ఆంధ్రభూమి వివిధ వార్షికాంకం

ఆదివారం 24-8-1975

కథానిక

అమావాస్య

టి. గౌరీశంకర్

జి. హరిశ్చంద్రప్రసాద్

సుబ్బారావు నడక హెచ్చిందాడు!

నేల ఈనిందా అన్నట్లు ఒకటే జనం. ఆ జనం తాబూకు ఫ్యాని రకరకాలుగా వుంది. అవి బహారద్దే ప్రదేశం. గొలుసులోని లింకులా ఒక దాని వెనుక ఒకటి కార్లు, రిక్షాలు, ఆటోలు, బస్సులు, స్కూటర్లు, సైకిళ్లు ఒకటేమిటి అన్నీ ఆ విశాలమైన సిమెంట్ రోడ్డు మీది నుంచి పరుగెడుతున్నాయి, భీకరమనెడి రోడ్డు మీది అవ్యక్త దురదృష్టాలు పందెం వేసుకుని పరుగెత్తినట్లు!

ఆకాశమంతా మేఘావృతమైంది!

"అసలు ప్రొద్దుటే బయలుదేరవలసింది." అనుకున్నాడు సుబ్బారావు. ఎక్కడో తళుక్కున ఒక్క మెరుపు మెరిసింది. దాని వెనువెంటనే ఉరుము ఉరిమింది, మనిషినంటి నడుస్తున్న నీడలా!

మెరుపు వెనుక ఉరుము... సుబ్బారావు తనలో తానే నవ్వుకున్నాడు. నల్లని ఆకాశం మీద మెరుపు మెరిసినట్టుంది, విషాదపూరితమైన అతని ముఖం మీద ఆ నవ్వు.

ఇంత నడిచిన అంగు ఇంకా టాంక్ బండ్ మీదకు కూడా చేరుకోలేదు. ప్రక్కనే వెళుతున్న వ్యక్తిని టైమ్ అడిగాడు. ఆరుగంటలు కావస్తోంది.

ఒక్కొక్కటిగా చినుకులు పడుతున్నాయి. హుస్సేన్‌సాగర్‌లో పడుతున్న ఆ చినుకులు సుబ్బారావు జీవితపు సముద్రములో పడుతున్న జీతపు రాళ్లలా వున్నాయి!

సుబ్బారావు జేబునొకసారి తడిమి చూచుకున్నాడు. "అమ్మయ్య" గొలుసు జేబులో భద్రంగానే ఉంది. తృప్తిగా నిట్టూర్చాడు.

"వర్షమింకా తురిస్తే బాగుండును" అనుకున్నాడు సుబ్బారావు విద్యుత్ సరఫరా మెరుగవుతుందనే ఆశలో. అతను విద్యుచ్ఛక్తి కొరతవల్ల 'లే ఆఫ్' కాబడిన ఒక పెద్ద ఫ్యాక్టరీలో చిన్న ఉద్యోగి గనుక.

"వర్షం ఎక్కువగా తురిస్తే ఇల్లు కాదుతుందేమో!" ఇల్లు జ్ఞాపకం రాగానే, భార్య శాంత కళ్లలో మెదిలింది. పాపం! పిల్లి లేవని పొయ్యి దగ్గర భాళీ గిన్నెలు పెట్టుకొన్నట్లుని వుంటుంది. ఉత మనిషి కూడ కాదాయే.

"డబ్బు చేతికందగానే జలేబీ కొనాలి! కడుపులో ఉన్న వాళ్లకు బోరెడు కోరికలుంటాయని, రకరకాల వంటకాలు తినాలని, ఏవేవో కొత్త ప్రదేశాలు చూడాలని...." ఇలా ఆలోచిస్తున్న సుబ్బారావు ఆలోచనలను కట్ చేస్తూ, పిచాచిలా ఉన్న డబుల్ డక్కర్ పేదమోతతో వచ్చి గుద్దుకున్నంతగా దానుకుంటూ టీచర్ టేక్ చేస్తింది టాంక్‌బండ్ కార్నర్ వద్ద. వెంట్రుక వాసిలో ప్రమాదం తప్పిపోయింది. లేకపోతే.... అది మృత్యువులా సుబ్బారావును కబళించేది. కాని ఇది అతనికేమీ కొత్తకాదు. ఏవో వగటికలలు కంటూ పరధ్యానంగా నడిచే అతనికి ఎన్నోసార్లు ఇలాంటి సంఘటనలు తారసిల్లాయి!

సుబ్బారావు గుండె ఒక్క క్షణమాగి తిరిగి కొట్టుకో సాగింది. ఈ గుండె ఇలాగే ఆగిపోతే ఎంత బాగున్నా... మరి శాంత, రవి గతి ఏంకాను? వెంటనే గుండె రెట్టింపు వేగంతో కొట్టుకో నారంభించింది.

బస్సు ప్రమాదం తప్పిపోగానే రవి గుర్తుకొచ్చాడు. వాడెప్పుడూ రొద్దుమీదనే ఆడుతూ వుంటాడు. ఇప్పుడేం చేస్తున్నాడో... ప్రొద్దుట బస్ ఫ్రీపాస్ కొనిమ్మని అడిగితే కొట్టాడు.

తన నిస్సహాయ స్థితి ఏమి తనకే జాలేసింది.

"నాయంత్రం వాడికి తప్పకుండా బస్ క్రీం కొనివ్వాలి!" నమ్మకంగా జేబు తడిమి చూసుకున్నాడు సుబ్బారావు. జేబులో గొలుసు లేదు. ఎక్కడో పెద్దగా ఉరిమింది. సుబ్బారావు మీద పిడుగు పడినట్లయింది. జేబుకు చిల్లుపుంది. తను నయం చిల్లిలోంచి క్రింద పడిపోకుండా కాళ్ళెడు తట్టుకుని వేలాడుతోంది.

సుబ్బారావు పునర్జన్మ పొందినట్లు ఫీలయ్యాడు. వెంటనే ఎపోర్ట్స్ కొట్టాడు. చిన్నప్పుడు ఏసినిలో వున్నప్పుడు నేర్చుకున్నట్లు. మళ్ళీ గొలుసు చేతిలోకి తీసి చూసుకున్నాడు. ఆకాశంపై మెరుపు మెరిసింది. ఆ మెరుపు వెలుగులో అతని చేతిలోని గొలుసు మెరిసింది. గొలుసులా అతని కళ్ళు మెరిశాయి. గొలుసును గట్టిగా గుప్పిట్లో బిగుట్టుకున్నాడు.

వర్షం జోరుగా పడుతోంది. తను బాగా తడుస్తున్నాడు. నడక హెచ్చాడు. వచ్చేప్పుడు ఇరానీ హోటల్‌లో 'చాయ్' తాగాలనుకున్నాడు.

నడుస్తున్న రోడ్డులో కాలికి ముల్లు లాంటిదేదో గుచ్చుకుంది. నన్నగా రక్తం కారుతోంది. అయినా నడకవేగం తగ్గించలేదు. తన జీవితమే ఒక ముళ్ల బాట!

గొలుసును గట్టిగా పట్టుకున్నాడు. ఆ రోజు బ్రతుక్కి ఆసరా ఆధారంలా పాట్ మార్కెట్ చేరుకున్నాడు అటు ఇటు చూసి మెల్లిగా ఒక 'గల్లీ'లోకి దారి తీశాడు. ఆ 'గల్లీ' మలుపులో అడ్డి మీద మసాలా వడల వాసన గుప్పుమంది. పాట్ మార్కెట్‌లోనికి వచ్చాడు. అంతా నిర్మానుష్యంగా వుంది... చీకటి! అటుగా వస్తున్న ఒక మనిషివాణి. ఆపి "ఇవాళ దుకాణాలు మూసివున్నాయేమిటి" అనడిగాడు. "ఇవాళ అమావాస్యకదా" అంటూ వీడి రాలుతూ వెళ్ళిపోయాడా పొగుడు.

ఇరవై, బస్ఫ్రీపాస్, ఇరానీ హోటల్ చాయ్, మసాలావడ అన్నీ కళ్లముందు తిరిగాయి సుబ్బారావుకు.

అతని జీవితంలో ప్రతిరోజూ అమావాస్య అయినప్పుడు ఈ రోజు మాత్రమే అమావాస్య అని సుబ్బారావుకేం తెలుసు!

ముచ్చటి...

ఊర్లో మంచంత యిసిత్రంగా అనుకొంటున్నరు.

అందరి నోళ్లల్లో గిదే ముచ్చట.

ఈర్ల గుట్టుకింద, తెల్కిల్లా పసుల పొరగాల్లు రాద్దెల్లి.

సర్కారు వస్తాల వజ్జేసున్న వాళ్లు గూడా గిదే ముచ్చట

సెనాయిసిత్రంగా సెప్పుకుంటున్రు.

ఒకరిర్ల సెప్పాల్నంటే యిసిత్రమైన ముచ్చేగ్గిది. ఎంద్కంటె

ముంద్రాల ఎమ్మెల్యేగూడ యిట్లజర్గలె.

గ్గాహారిపేట-రావులపాలెం.

రావులపాలెంల మొ తంమీద తెక్కజేసై నూరు సంపాదాలుగూడ వుండయి. టీమునిస్సదే. అయినగనీ గ్గాహారి జంగయ్య మెస్సద్దంక పంట్రిగవుండె. జంగయ్యపార్టీలోగనున్నట్టుండె. అంద్కనె ఈ సారి మంత్రిగాలె. జంగయ్యమంత్రిగ వున్న లేకున్నగనీ పూర్లమందికి ఏమంత పాయినగనిపించదె. ఒకతీరగనైతె మంత్రి పదవి పోయినంకనే జరంత మంచిగుండె. ఎంద్కంటె జంగయ్య మంత్రి పదవి కోసాన్కని అప్పుడప్పుడు వాల్లని వీల్లని దయ్యబడ్తడు. అప్పుడప్పుడు సర్కారోల్లు మాదూరిగురించి పట్టిలేరని గడబడ జేస్తడు.

రావులపాలెంలగూడ రాజకీయాలున్నాయి. ఊర్ల బాగా భూములున్నోల్లు బలగమున్నోల్లు, ఇదరే వున్నరు. ఆయిదర్ల మైసయ్యదే ఇనుంత పెదచెయ్యి ఎయ్యయ్యకి మైసయ్యకంటె ఎక్కువభూములు గిట్ల వున్నగనీ, మైసయ్యనే మంచి పేరు వుంది.

నిజంగా ఆలోచనసేస్తె ఇదరు ఒకేతీరు మనుషులనిపిస్తరు. అయితే ఎవరిమట్టుకు వాల్లు రాజకీయాల నడిపిస్తరు. మధ్యల ఇదరు ఒకేతీర్ల ప్రజలకోసాన్కే మేమి పంత సేసాన్నమంటరు. మైసయ్య ఏం జేస్తలేదని ఎయ్యయ్య అంటడు. ఎయ్యయ్య ఏంజేస్తలేదని మైసయ్యంటడు. ఏది నమ్మాల్నో ఎవరిర్ల అర్థంకాదు. అల్ల మనసులనింతమతలాబులున్నయి. మొహం ముందల మాట్లాడెటొకతీరు. వేనెట్టి ఇంకోతీరు.

అంద్కనే పూర్ల బిజిలిదీపాలు రావాల్నని అంటరు. గనీ అవిరావు. రాలేగూడ. పూర్ల తాగ్గందుకు నీళ్ళులేవు. అయినగనీ ఎవరేంచెయ్యబేజేస్తరన్న నమ్మకమయినలేదుగూడ.

పూర్ల పవభానలేదు-పోగాలైనె పక్కూర్ల హాకీంసాబున్నడు. ఆయనతానిచ్చిపోవాలె లేకుంటె పట్నందన్న పోవాలె. పూర్ల యిహ్మాలుకూడాలేదు నడువుకుంటుండుకు. ఏర్ధాంకనోపోవాలె నడువుకుంటుందుకు.

గ్రివన్నీ జర పెద్ద పెద్ద గనిపించెటి ఇసయాలు. ఇట్లనే సెనాసిన్న ఇసయాలున్నయ్. గనీ ఎవలుగూడ వాల్ల ముఖాలు చూద్దెసూడరు. గరీబోల్లు, పాపం! కష్టాలు పడుతునే ఉంటరు. వారిని పట్టిజేసేటోల్లు లేనేలేరు.

ఉన్నోల్లు బంగల్లా కిానుని-సత్తా లాడ్తరు. తాగ్తరు. వాల్లిష్టమయినట్లు పరిపొయ్యిండుఅని చెప్పెటందుకు వీలయితుండె. గనీ అట్లగాలే.

సంగయ్య కూతురు-ముత్యాలుతోని కల్సి ఎల్లిపొయ్యింది. అంద్కనె పూర్ల అందరు సంగయ్య కూతుర్ని, లేచ్చిపొయ్యిందు అంటున్నారు. అది నెనా బాధగ అనిపిస్తాంది మైసయ్యకు. సంగయ్యతగూడ మనసుల ఏదోతీర్ల అనిపిస్తాంది.

ఎంతైసగాని మైసయ్య మైసగల్లోడు. సంగయ్య కూలిజేస్కొని బద్కోటోడు. ఒకకాలమిలనైతే సంగయ్య తాతలు గిట్ల మైసయ్యతాత-అన్నే పనిజేసిండ్రు. గిప్పుడైతే సర్కారోల్లు యిచ్చిన ఐదుకు భూముల సాగుసేస్కుంటున్రు. ఎంతయిన దీగా. సంగయ్య-మైసయ్య ముంగట సెనా సిన్నోడు గనీ సంగయ్య తాన్కి సదువు రాకున్నగని ముత్యాల్ని సదివిచ్చిండు. పట్నంల కాలేజీల సదువుకొంటాంది. సంగయ్యకు ఎట్లంగయినగానీ ముత్యాలుకు మంచిపోరగాన్నిచూసి పెండ్లి చేసెయ్యాల్నని వుండె.

మైసయ్యకుకూడా కొండయ్యకు బాగ కట్టుగుండు పెండ్లిచెయ్యాలని వుండె. పక్కోల్ల చెల్లెల్ని బిడ్డఉంది. గ్గాచెల్లెలయితే పెట్టుపోతాలు దాగనేస్తది. గ్గాసంబంధమే పిసల చెయ్యాల్నని ఉండె గనీ ఒక్కతీర్ల జరగలె. ఇంట్ల గిట్టనే కూసుని ఏదో ఆలోచన జేస్తఉండె.

గింతట్లనే రామసామి ఏడ్కెంచో వొచ్చింది. రామసామి కొడ్కు పొద్దాల పట్నంకెంచి రాంగనే గీమువ్వట ఎక్కయింది. రామసామి మైసయ్యకు పట్నంల జరేటివి. పూర్ల సువ్వట్లు అన్ని చెప్తడు. మైసయ్య పూర్లమందికి ఎవలికన్న పైసలిస్తే కాయితాలు రాసిస్తడు. మైసయ్యకి ఒక్కతీర్ల ఆలోచనజేస్తే రామసామి మాట మీద జరంత నమ్మకముంది. అంద్కని రామసామి ఏదన్నచెప్పినగాని ఆలోచన జేస్తడు.

"నమస్తే దొర"—వస్తనే రామసామి అన్నడు.

"నమస్తే. ఏంది రామసామి పట్నం కెల్లి ఎప్పుడో వస్తివి."

"జరసేపటి ముందొచ్చిన్. ఎన్మడిగంటల బండిలవొచ్చిన!"

"ఆడ...పట్నంలనే వున్నట్టున్నడు. బంగయ్య...కల్సిండా!"...

"కల్సిండు...కల్సిండు...పూర్ల... నీళ్ళకు కష్టమయితాందని బాయిలు గిట్ల తవ్వియ్యాల్నని వైరవీ జేస్తాన్న అని జెప్పిండు.

"గట్లనా..."

ఏదో రామసామిలోని మాటాడుస్తుండె గాని మనసుల మాత్రం కొండయ్య లేసిన పనే తొలుస్తాంది.

"అవు...దొర...పూర్ల అందరు అనుకుంటున్రు...నేనుగూడాయిన్న..గ్గదే ముత్యాలను...మన..."

"అవు"...

"సదువు నెప్పిస్తెగ్గిదే బాధ పొరల్లోని. "....."మైసయ్య ఏంమాట్లాడ్తే.

"దీనెస్త...సంగయ్య...హైదరాబాదుగూడ వుండె తీర్తది. లేకుంటెముత్యాలకి యింత ధైర్యం ఏడికెంచి వొచ్చింది."

"..."ఏంమాట్లాడ్తే. వింటనేవుండి పొయ్యిండు."

ఇంతట్లనే—ఎవరో పోరగాడువుర్కొంచ్చిండు.

"దొరా!...నిన్నదొర...పొద్దాల పట్నములకు అగుపడిండట."

పోరగాడన్నడు.

"ఏదా!"

"నేకెనలు జెప్పిన్రురా!"

అదే! దొర మన సర్పీసు డ్రైవరు లేడు...ఆయన జెప్పిండు..."

"ఏంది జెప్పిండురా!"

"నిన్నదొర...ముత్యాలు ఇదరు కల్సిండ్రట. ఆల్లిదరు పెల్లి సేసుకుంటట్టే కన్పిస్తార్లు అదిగూడ అన్నడు."

"నేనసుకుంటనేవున్న గిట్లనే...ఏదో అయితదని..."అన్నడు రామసామి.

మైసయ్యకు ఇక మాటల్లేం ఇప్పిష్ట లేదు. కొడ్కుమీద కోపంతో సంగయ్య మీద కోపమొచ్చింది. కన్నుల కోపం మండుతాంది.

"ఆరే...పోలిగా..."

కోపంలోని పిల్చిండు మైసయ్య.

పోలిగాడు బయంతోటి లోపట్కించి వచ్చి నిలబడ్డడు.

"జూస్తవేంరా పొయ్యి...సంగయ్యను ఈడికి లేస్కొరండి..."

మైసయ్య ఏదో జేసెటట్లనే జుగుయింది పోలిగాడికి.

రామసామికూడా బయమయిండి. ఆగుంటండ్రు.

ఎవరిర్లగాని ఆత మాట్లాడటంద్కు ధైర్యం సాల్తలేదు.

అంద్కనే ఎవరొచ్చినగనీ సప్పుడైయ్యక వుండిపోయిన్రు. రామసామి సోట్లకెంచికూడా మాటలొస్తలేవు.

కొంచెం సేపట్ల సంగయ్యను తీసుకొచ్చిన్రు. సంగయ్య పొలాలు ఆకజేతులు పెట్టొనే వచ్చిండు. ఎంతయినగనీ నెత్తోల ముచ్చట. వాల్లు ఏదిజేసినగని వాల్లిదరు ఎప్పుడో అన్నరు. అది పూర్ల అందరు ఎప్పుడో అన్నరు. అది దాన్కి సదువెండ్రు. అయిన తాతకు లేని పన్ని ఎందుకుపోతవు అన్నరు. అది యియ్యాం జేసినపన్ని నిర్చి పోగులు పెట్టాలె. గిట్లనా సేసెద్ది. ఛీ...ఛీ... ఇప్పుడు వొరకెట్ల జెప్పాలి...అనుకుంటనే మైసయ్యకేసి చూసిండు. సంగయ్యకు కాల్లు నేలకు సల్తలుద్దయి. సంగయ్యకు ఏంజెయ్యాల్నో అర్థంకుతలేదు....

"దొరా!...అంటూవొచ్చి మైసయ్య కాల్లమీద పడిపొయ్యిండు. ఏడుస్తున్నడు. తల భూమికేసి కొట్టుకుంటుండు.

ఇవంతా చూసినగనీ మైసయ్యకేమి

(మిగతా రేపు పేజీలో)

ప్రజానాయకుడు ప్రకాశం

ఆగస్టు 23వతేదీ ఆంధ్రకేసరి శ్రీప్రకాశం జన్మదినం. అశేష ఆంధ్రప్రజానీకం ఆ మహానాయకుని సంస్మరించి భక్తి ప్రపత్తులతో శ్రద్ధాంజలి పటిస్తారు. శ్రీప్రకాశం జీవిత చరిత్ర ఆంధ్రలోకానికి సుపరిచితమైనది. తన జీవిత కాలంలో సిద్ధపురుషుడై ప్రజల ప్రేమాభిమానాలను చూరగొని చరిత్రకెక్కిన మహాపురుషుడు ఆయన.

ఆంధ్ర ప్రజల అఖండిత దేశభక్తికి, త్యాగనిరతికి, ఉత్సాహోద్రేకాలకు ఆంధ్రకేసరి ప్రతీక. దేశ స్వాతంత్ర్య సమర కాలంలో గాంధీజీ అనుచరుడై దక్షిణ భారత రాజకీయ రంగానికి అనేక సంవత్సరాలు సారథ్యం వహించిన స్వాతంత్ర్య సమర యోధుడు.

శ్రీప్రకాశం పంతులు గొప్ప రాజకీయవేత్త. పట్టిన పట్టు వదలని రాజకీయ చతురుడు. అధికార తృష్ణకూ, పదవీ వ్యామోహానికి లోబడనివ్యక్తి. అయితే, అవసరమైనపుడు పదవులపోరాటాల సందర్భాలలో ఆయన ప్రముఖమైనపాత్రవహించకపోలేదు. ధైర్యంగా నిలబడి ఎవరి నైనా, ఎందరినైనా, ఎదిరించగల దిట్ట. రాజకీయ రంగంలో ఎప్పుడూ యితరులను ఎదిరించి పోరాడేవాడు. ఏనాడూఅపజయం పొందలేదు.

పరిపాలన దక్షతలో ఆయనకు ఆయనే సాటి. ప్రభుత్వంలో వున్నవారందరికీ ఆయనపట్ల భయమూ, భక్తి వుండేవి. 1950ప్రాంతంలో తమిళనాడులోనుమారు మూడు నెలలు, తరువాత ప్రత్యేకరాష్ట్రం ఏర్పడినప్పుడు, పదినెలల పాటు ప్రధాన్యానికి సారథ్యం వహించారు. నాటి రాజకీయ సంఘటనలలో అపూర్వమైన సంయమనం తీసుకొనివచ్చారు. సతమతకలావున్న పరిపాలనా యంత్రాంగంలో నవచైతన్యం తీసుకొనివచ్చారు. పరిపాలనా భవంలో సిద్ధహస్తులైన ఐ. సి. యస్. ఉద్యోగులుకూడా ఆయన ధాటికి తట్టుకోలేకపోయారు. ఆశయాలు, ఆశయసిద్ధికై అనుసరించవలసిన మార్గోపాయాలను గురించి, గాంధేయ తత్వాన్ని గురించి ఆయన ఎన్నడూ తర్జనభర్జనలకు దిగలేదు. లక్ష్యసిద్ధికై అనుసరించే పద్ధతులు కాక, లక్ష్యమే అతి ప్రధానమైనదని ఆయన వాదన. ఆంధ్రరాష్ట్రపు ప్రప్రథమ ముఖ్యమంత్రిగా శ్రీప్రకాశంపంతులు ప్రజల భాగ్యోన్నతికి గట్టి పునాదులు వేశారు.

జర్నలిజం,

మనదేశంలోజర్నలిజంఅనేకఒడుదుడుకులకుగురియైనకాలంలో శ్రీప్రకాశం నడిపించిన "స్వరాజ్య" అనే ఆంగ్ల దినపత్రిక మన జాతీయతకు సవయగ వైతాళికస్థానం పొందింది. తొలి పత్రిక 1921 అక్టోబరులో వెలువడింది. ఈ పత్రిక ద్వారా అనేక సంవత్సరాలు విదేశీ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ప్రజలతనివిప్లవాన్ని ప్రబోధించారు. స్వరాజ్యపత్రికలోనిచేసిన అనుభవం గడించినవారు తరువాతి కాలంలో ప్రముఖ జర్నలిస్టులుగా రాణించారు.

(మిగతా రేపు పేజీలో)

ఉమాపతివర్మ

వైజ్ఞానిక కల్పనాసాహిత్యంలో విభిన్న ధోరణులు

కాల యంత్రాన్ని (టైమ్ మెషీన్) నిర్మించి భవిష్యత్‌లోకి తొంగి చూడటం ఎవరికయినా సాధ్యమా? కాని దురదృష్టవశాత్తు అది ఎవరికీ సాధ్యం కాదు. కాని ప్రపంచంలో ఎంతో వైజ్ఞానిక కల్పనా సాహిత్యం (సైన్స్ ఫిక్షన్) వుంది. ఈ సాహిత్యం ద్వారా పాఠకుడు భవిష్యత్ ఎలా వుంటుందో ఊహించుకోవచ్చు.

ప్రపంచంలో ఎంతో కల్పనాసాహిత్యం వెలువడుతున్నా రచయిత మన సత్యాన్ని బట్టి, నివసిస్తున్న సమాజాన్నిబట్టి భవిష్యత్‌ని ఊహించడంలో తేడాలు కన్పిస్తాయి.

ప్రపంచ వైజ్ఞానిక కల్పనా సాహిత్యంలో రెండు ధోరణులు ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయని. అవి ఆంగ్లో-సాక్సాన్, సోవియట్ (సోషలిస్టు) ధోరణులని. అవి ఒకదాని కొకటి భిన్నంగా వుంటాయని ప్రఖ్యాత ఫ్రెంచ్ విమర్శకుడు జాక్వీస్ బెర్జెర్ పేర్కొన్నారు.

పెట్టుబడిదారీ దేశాల్లోని రచయితల రచనల్లో ప్రస్తుత పెట్టుబడిదారీ విధానానికి సంబంధించిన వాస్తవిక పోకడలు కనిపించినా భవిష్యత్ పట్ల వీరి కల్పనలో నిరాశావాదం హద్దుగా వెల్లడవుతుంది.

ఉదాహరణకి, ప్రఖ్యాత అమెరికన్ వైజ్ఞానిక కల్పనా రచయిత రెడ్బ్రాడ్‌బరీ వ్రాసిన "హౌస్ ఫీట్ 451" అన్న నవలలో భవిష్యత్‌లో గ్రంథాలు గాని, సంస్కృతిగానీ కనిపించవు. స్వతంత్ర ఆలోచనా ధోరణుల్ని ప్రతిబింబించే నవలల్ని దాచడానికి ప్రయత్నించిన వారంతా చిత్రహింసలకు గురవుతారు. అంతూదరీ లేకుండా కుప్ప తెప్పలుగా వస్తున్న సాహిత్యాన్ని చూసి దిమ్మెర పోతున్న 'సగటు అమెరికన్'ని దృష్టిలో పుంచుకుని రచయిత భవిష్యత్ మానవుడ్ని ఊహిస్తాడు. ఈ భవిష్యత్ మనుషులు దీనిని గురించి వర్ణించారు. కారు మోడల్స్, యాత కొలనుల పగైరాల పేర్లు ఉదహరించడం తప్ప. మానవుడు దేన్ని గురించి ఆలోచించడానికి వ్యవధి లేనంతగా యిక్కడ ఎన్నో క్రీడలు, వినోదాలు వుంటాయి.

అనేక మంది పశ్చిమ దేశ రచయితలు భవిష్యత్‌ని రాశి (క్వాంటిటేటివ్) దృష్ట్యా తప్ప వాని (క్వాలిటేటివ్) దృష్ట్యా చూడరు. వీరి రచనల్లో పాఠకుడికి పోలీసులు వెన్నంటి తరుముతున్న దోపిడీ గాళ్ళు దొంగలే ఎదురవుతారు. వీరి రచనల్లో కనిపించే ఒక్క తేడా ఏమంటే ఇక్కడ నేరాల సంఖ్య అమితంగా ఎక్కువగా వుంటుంది. రెండవది, పోలీసులు అంతరిక్ష రాకెట్లలో దొంగల్ని తరుముతారు. ప్రస్తుత ఆధునిక బూర్జువా సమాజంలో జరిగే క్రూరమైన పోటీని దృష్టిలో పుంచుకొని, రచయితలు తమ రచనల్లో మానవ స్వభావాల్ని స్వాధీనం చేసుకోవడంలో గత పెట్టుబడిదారీ వర్గాల మధ్య పోరాటం జరుగుతున్నట్టు వర్ణిస్తారు.

ఒక్క మాటలో చెప్పాలంటే, వారి వైజ్ఞానిక నవలల్లో భయం, బాధ, అసంతృప్తి, నిరాశలు కన్పిస్తాయి.

కాని సోవియట్ రచయితలు భవిష్యత్‌ని మరోలా ఊహిస్తారు. ఉదాహరణకు ప్రఖ్యాత సోవియట్ వైజ్ఞానిక కల్పనా రచయిత ఇవాన్ ఎఫ్రెమోవ్ వ్రాసిన "నెబులా ఆండ్రోమెడా" అన్న నవలల్లో భవిష్యత్ ప్రపంచం మానవతా కమ్యూనిస్టు ఆశయాల్ని సాధించిన మానవ సమాజంగా వర్ణింపబడింది. ఈ సమాజంలో హేతువాదం, సమానత్వం, సౌభ్రాతృత్వం, మానవాళి ఉన్నత వాంఛలు విజయం పొందేవిగా వర్ణింపబడతాయి.

పోలెండ్‌కి చెందిన వైజ్ఞానిక కల్పనా రచయిత స్టానిస్‌లా లెమ్‌ని తీసుకుందాం. ఈయన "ఆస్ట్రోనాట్స్", "మాజెల్లాన్స్ క్లౌడ్", "సోలారిస్" అనే ప్రఖ్యాత నవలలు వ్రాశారు. ఈ నవలల్లో కూడా కమ్యూనిజం విజయం పొందే భవిష్యత్ కనిపిస్తుంది. రచయిత వివిధ తరహాల నూతన సమాజాన్ని తన రచనల్లో పరిశీలిస్తాడు.

సోవియట్ రచయితలుగాని, యితర సోషలిస్టు దేశాల రచయితలుగాని భవిష్యత్‌ని ఎలా వూహించినా, వీరి రచనల్లో ఒక అంశం ప్రధానంగా కనిపిస్తుంది. వీరికి భవిష్యత్ పట్ల భయంలేదు. భవిష్యత్‌ని విశ్వాసంతో ఎదుర్కోవడానికి సిద్ధపడుతారు. భవిష్యత్ లక్షణాల్ని పరిశీలించి ముందుగా వూహించడానికి ప్రయత్నిస్తారు.

భూమి మీద వున్న ప్రజల్ని ఆవరించే ప్రమాదాల్ని హెచ్చరించడమే నిజమైన వైజ్ఞానిక కల్పనా సాహిత్యం యొక్క ముఖ్య కర్తవ్యం.

మానవాళి భవిష్యత్ ఎన్నో సమస్యలతో నిండివుంది. ఎన్నో కోట్ల మంది ప్రజలతో నిండివున్న భూమిని తరచుగా ఒక పెద్ద అంతరిక్ష నౌకగా అభివర్ణించడం జరుగుతూ వుంటుంది. తమకు వనరులు క్రమంగా తరిగిపోవడం, ప్రాణవాయువు కొరత, ఆహారం కొరత మొదలయినవెన్నో అనుకోని సంఘటనలు మానవులు ఎదుర్కొనవలసి వస్తుంది.

ఈ "శాపాల్ని" పరిష్కరించడం పట్ల మనలోక వాసుల్లో ఆసక్తి పెరగడం వల్ల నూతన శాస్త్రీయ విజయాలతో వీటిని పరి

(మిగతా రేపు పేజీలో)

అలెగ్జాండర్ కజన్‌ట్సేవ్





కల్పనాసాహిత్యంలో ధోరణులు

(3వ పేజీ తరువాయి)

కష్టపడినవానికి ప్రయత్నాలు ఆటంకమగుతాయి. చమురు, ఆహారం కొరతల్ని నివారించడానికి యిప్పటికే ఎంతో కృషి జరిగింది. సింథటిక్ ఆహార పదార్థాల్ని తయారు చేయడానికి ఎన్నో చేపట్టబడ్డాయి. పంటసారంగల్గిన వ్యాధుల్ని అరికట్టే పరిశోధన మూలంగా మానవుని వ్యాధినిరోధం, ఆయుర్దాయం పెంచి రక్షించడానికి పీలవుతుంది.

రాజకీయ రంగంలో కల్పనాత్మక నూతన విషయాల మూలంగా మామూలు జీవితాలు మారుతాయి. సాగరాలకి యామికి మధ్య వుండే పరస్పర సంబంధాల్లో మార్పు సంభవిస్తుంది. నీరు కూడా నిధానదొగ్గుపడుతుంది. ప్రజలు కూడా దీర్ఘకాలగారి పీల్చు కోవడం నేర్చుకొంటారు. అలెగ్జాండర్ డెల్గడో అనే ప్రఖ్యాత సోషియాలజిస్టు కల్పనా రచయిత "మానవుడు-ఉపగ్రహం-సరం" న వంశాలపై వివరంగా వివరిస్తాడు.

మన బాగోగు ఉపరితాన్ని మాత్రమే యింత వరకూ అభివృద్ధి చేసిన మానవుడు మహాసాగరాలకి, గాలిన్నాటికి, మామీదనే ప్రతి అణువుకి అధిపతి అవుతాడు.

ఒక మక్కలో చెప్పాలంటే సోవియట్ యూనియన్, తదితర సోషలిస్టు దేశాల వైజ్ఞానిక కల్పనా సాహిత్యంలో ఎంతో ఆశావాదం కనిపిస్తుంది. భవిష్యత్ అంతా సుందరంగా, భవ్యంగా కనిపిస్తుంది.

సోషలిస్టు వైజ్ఞానిక కల్పనా సాహిత్యానికి పట్టిన దేశాల వైజ్ఞానిక కల్పనా సాహిత్యానికి కనిపించే ప్రధానమయిన తేడా యిదే.

(తమకళలను, సాహిత్యాన్ని అభివృద్ధి చేసుకోవడంలో సోవియట్ జాతులు సోషలిస్టు వాస్తవికతా సూత్రాలను గట్టిగా అనుసరిస్తున్నాయి. సోషలిస్టు వాస్తవికత అంటే పేదవారిని, వారి చారిత్రక పరిస్థితుల దృష్ట్యా, వారి విప్లవ పరిణామం దృష్ట్యా చిత్రీకరించడం, సోషలిస్టు వాస్తవికత, వాస్తవాన్ని ఆదర్శంతో, నైతిక విలువలను రసాయిలలో మేళవించి తద్వారా ప్రపంచం ఎలా వుంటే, ఎలా వుండాలో చిత్రిస్తుంది.)

ప్రజానాయకుడు ప్రకాశం

(3 వ పేజీతరువాయి)

వారు. వారు ఎక్కడికి వెళ్ళినా, ఎక్కడ పనిచేసినా, స్వరాజ్య పత్రికను, దానికి సంపాదకత్వం వహించిన శ్రీ ప్రకాశాన్ని తమ జీవిత కాలంలో మరిచిపోలేదు.

శ్రీ ప్రకాశంగారి స్వరాజ్య పత్రిక ప్రకాశవంతంగా వెలిగింది. భారత జాతీయతా భావాలకు ప్రతిబింబంగానిలచింది. నిరతరం బ్రిటిష్ ప్రభుత్వాన్ని ఎదిరించింది. స్వరాజ్య పత్రిక మహోన్నత స్థాయిలో నడిచిన రోజుల్లో అది జర్నలిజం సత్సంప్రదాయాలకు వన్నెలు తీర్చి దిద్దింది. చెప్పదలచుకొన్నది నిర్భయంగా నిర్మొహమాటంగా చెప్పింది. ఈ పత్రికను గురించి శ్రీ దాసా సుబ్బారావు ఒక చోట వ్రాస్తూ: లాభాపేక్ష లేకుండా సేవా తత్పరతతో స్వరాజ్య పత్రిక నడిచింది. జర్నలిజానికి విస్మూర్పైపథకులు శ్రీకర్షి దిద్దింది. ఈ పత్రిక ప్రచార లక్ష్యాలను కాపాడుకొంటూ, కేవలం లాభదృష్టిలో వ్యాపారస్థాయిలోకి దిగజారకుండా వుండాలంటే దీని అవసరం ఎంతైనా వుంది అని అన్నాడు.

శాసనసభ

శ్రీ ప్రకాశంగారు పార్లమెంటేరియన్. సుదీర్ఘకాలంలో శాసనసభలో పాల్గొన్నారు. ఈ కాలం అనేక విధాలుగా అపూర్వమైనది. రాజకీయ విషయాలలో అనేక సందర్భాలలో ఆయన ప్రదర్శించిన ధైర్యానికీ, చూపిన చొరవకూ శాసనసభ ఒక రంగస్థలమైంది. పార్టీని పిడివిపెట్టడం, శాసన సభాధ్యక్షుణ్ణి విక్షరించడం, ఎడతెరపి లేకుండా శాసనసభలో గంభీరమైన ప్రసంగాలు చేయడం, రాత్రంతా శాసనసభా సమావేశాలు కొనసాగించడం వంటి సంఘటనలు ఆయన రాజకీయ ధైర్యానికి దృష్టాంతరాలు. శాసనసభలో ముఖ్యంగా అధికార పక్ష సభ్యులలో వారి ప్రతిపాదాలకు దిగినప్పుడు ఆయన విజృంభించేవాడు. ఆయన దక్షతగల ప్రతిపక్ష నాయకుడిని గుర్తించి ట్రెజరీ బెంచీలలోని శాసన సభ్యులు హడలెత్తి పోయేవారు. మన శాసనసభా చరిత్రలో రాజాజీ, ప్రకాశం, కళా వెంకట్రావు, తెన్నేటి ప్రభృతులు పాల్గొన్న రోజులు బహుశా మళ్ళీ తిరిగి రావేమో వచ్చు.

శ్రీ ప్రకాశంగారి గంభీరమైన వ్యక్తిత్వంవల్ల శాసనకారిన పరిస్థితులు చాలా గొప్పగా ప్రభావితమైనాయి. గాంధీయుగం పూర్వపు రోజులలోకాని, గాంధీయుగం తరువాతకాని, ఆయన వ్యక్తిత్వంయింతగా రాణించేది కాదేమో! దేశం సర్వత్రా తీవ్ర సంచలనం వ్యాపించిన కాలంలో ఆయన కాలాన్నుగుణంగా వ్యవహరించి రాజకీయాలను నడిపించారు. ప్రజలకు సరియైన నాయకత్వం వహించిన ప్రజా నాయకుడాయన. భావితరాలవారు, యీ మహానాయకుని స్మృతి ప్రేమపూర్వకంగా లోతో భక్త్యంజలిఘటిస్తారనటంలో సందేహం లేదు.

అమెరికా ద్విశత వార్షికోత్సవం

అమెరికా గడ్డలో ద్విశతవార్షికోత్సవం జరుపుకోబోతోంది. 1962వ సంవత్సరంలోనూ. యు.యస్. కెన్నెడీ అధ్యక్షులుగా వున్నప్పుడే, ద్విశతవార్షికోత్సవసన్నాహాలు ప్రారంభమైనాయి. ఆయన హత్యానంతరం, అధ్యక్షులు లిండన్ జాన్సన్ అమెరికా ప్రజాస్వామ్య ద్విశతవార్షికోత్సవ కమిషన్ నొకదానిని నియమించారు. తదుపరి సభ్యులు దుర్మరణానికి గురిచేసిన ఆరోపణల్తో యీ కమిషన్‌ను వెంటనే రద్దు చేయవలసివచ్చింది. ఆ తర్వాత నొకాయన మాజీ రాష్ట్రపతిగా వుండిన జాక్‌వార్నర్ అధ్యక్షుడిగా అమెరికా ప్రజా ద్విశత వార్షికోత్సవ ప్రత్యేక సంస్థనొకటి నియమించడం జరిగింది. జూలై 4వ తేదీన అధ్యక్షులు జిమ్మీకార్టర్ ఈ ఉత్సవాలకు లాంఛనంగా ప్రారంభోత్సవం జరిపారు. ఈ ఉత్సవాలు రెండు సంవత్సరాలు జూలైవరకు, అంటే ఒక సంవత్సరంపాటు జరుగుతాయి.

అయితే ఈ ఉత్సవాలు ఎలా జరపాలి అనే విషయంపై నిర్వాహకులు సిగపట్లు పట్టుకున్నారు. మంచిచెడులను బేరీజు వేసుకొనే ఉత్సవాలుగా జరుపుకోవాలని వివేకవంతులయిన అమెరికనులు భావిస్తున్నారు. అమెరికాను కనుగొనిన తొలి పర్యాటకులు ప్రకటించిన ఆశయాల నుంచి అమెరికన్ జాతి చాలా దూరంగా వెళ్ళిందని వారి భావన. అయితే మరొక వర్గం వారు యీ ఆశయాలను యీనడించుకొంటున్నారు. ఈ సందర్భాన్ని సరదాగా గడిపేయడమే, డబ్బుచేసుకొనేందుకూ వీలు మేగంపాలని యీ వర్గం తాత్రయ పడుతూంది. బీర్ త్రాగే రకరకాల మగాడు, టీ-షర్టులు, స్ట్రీంచేరిసంచులు, ద్విశతవార్షికోత్సవచిహ్నాన్ని ముద్రించిన తువ్వాళ్ళు, కుర్చీలు వంటి వాటితో వ్యాపారులు పాపులదుపడించేస్తారు. వీధిపేకలవెనుకభాగంలో అమెరికాను కనుగొనిన తొలి నాయకుల బొమ్మలు ముద్రింపబడ్డాయి. స్వతంత్ర అమెరికా అవతరణను ప్రకటిస్తూ 1776 జూలై 4న ఫిలడెల్ఫియాలో మ్రోగించబడిన 'స్వతంత్ర గంట' చిహ్నాలను అత్యధిక సంఖ్యలో, విపరీతమైన హెచ్చు ధరలకు అమ్మడం జరుగుతూంది.

అమెరికా రెలిజియస్ సంస్థలో కూడా ఇదే వ్యాపారధోరణి చోటుచేసుకుంది. ద్విశత వార్షికోత్సవ సందర్భానికనుగుణమైన విధంగా తమతమ నడుకుల ప్రకటనలను రూపొందించుకొంటూ వ్యాపారస్థులు పంపిన ప్రకటనలతో అమెరికన్ రెలిజియన్‌లో అధికకాలం కేటాయించడం జరిగింది. ఈ ఉత్సవాలను "ద్విశతవార్షికోత్సవాలు" అనే కంటే "వ్యాపారశతవార్షికాలు" అనడం బాగుంటుందనే హాస్యోక్తి బాగా వినవస్తోంది.

అమెరికా స్వాతంత్ర్యానికి సంకేతమైన ప్రిన్స్ "స్వాతంత్ర్య విగ్రహం" మాతృదేశంలోనే మాతృదేశాలనిన్యూయార్క్ న్యూజెర్సీ రాష్ట్రాలమధ్య వివాదం తలెత్తింది. అమెరికాలోని స్వాతంత్ర్య విగ్రహం 'వర్జిన్' అని పిలువబడుతుంది. ఈ విగ్రహం న్యూ యార్క్ హార్బర్‌లోని ద్వీపంపై నిలిచివుంది. అయితే యీ హార్బర్ న్యూజెర్సీ రాష్ట్ర "ప్రాంతీయ జలాలలో"వుంది. ఈ స్థిరత వార్షికోత్సవాల సందర్భంలో యీ జలాలపై ఆధిపత్యాన్ని నిర్మించి దాని పై ప్రయాణించేవారినుండి సుంకం వసూలు చేయాలని లాభాపేక్ష పరులయిన వ్యాపారులు పథకాలు తయారుచేశారు. కాని, న్యూయార్క్, న్యూజెర్సీల మధ్య రేగిన వివాదం యీ నిర్మాణాన్ని తలపెట్టిన వ్యాపారులను చిక్కుల్లో ముంచింది. తాజాగా అందినసమాచారాన్నిబట్టి ఈవివాదానికి సంబంధించి న్యూజెర్సీ రాష్ట్రానికి వ్యతిరేకంగా చేసిన దావాను న్యూయార్క్ నగర పాలకవర్గం కోల్పోయిందని తెలుస్తోంది.

కాగా, ఉత్సవాలపట్ల యీ పోరణులు మొత్తం అమెరికన్ జాతికి అప్రతిష్ఠను తెచ్చి పెడ్తాయని పాలకవర్గం భావిస్తూంది. వ్యాపారస్థులలోని పై వర్గాల వారికే యీ విషయం బాగా తెలుసు. అమెరికాలోని బడా వ్యాపారస్థుడయిన జాన్ రాక్‌ఫెల్లర్ ప్రకటనలో యీ విషయం బాగా వ్యోతకమవుతూంది. "మనలను అనేకక్లిష్టసమస్యలెదుర్కొంటున్నాయి. ద్విశత వార్షికోత్సవాలను మనలను తిరిగి దేశానికి అంకితం చేసుకొనే విధంగా గడుపుకోవాలి" అని రాక్‌ఫెల్లర్ ప్రకటించారు. ప్రఖ్యాతఅమెరికన్ టివి పరిశీలకుడు వాల్టర్ క్రాంకైట్ కూడా అలాంటి అభిప్రాయాన్నే వ్యక్తం చేశారు. "మన దేశాన్ని నిర్మించడంలో ఉపకరించిన విలువయిన ఆశయాలను మననం చేసుకోవడానికి యీ వార్షికోత్సవాన్ని మనం వినియోగించుకోవాలి"అన్నారాయన.

అయితే అమెరికాను నిర్మించడానికి తోడ్పడిన ఆ "మహత్తర విలువలు", "వ్రాతమక విలువలు" ఎలాంటివి? అవి ఇప్పుడేమైనాయి?

చరిత్ర పుటలను చక్కబరిచి తిరగేస్తే ఎంతటి కష్టాలను భరించితే అమెరికా నిర్మాణం జరిగిందో అర్థమవుతుంది. చిట్టా వ్యాపారస్థులు, షేర్ హోల్డర్ల, లాభాపేక్షపరుల, దోపిడీదార్ల, మాఫియా వరకులకోసం స్వర్గాన్ని నిర్మించాలనే ఉద్దేశ్యంతో ఆ కష్టాలను వారు భరించలేదు. పైగా దేశంలో సైనిక సామగ్రిని తయారుచేసే మారణాయుధ పరిశ్రమలను నెలకొల్పి, అక్కడ ఉత్పత్తి చేసిన ఆయుధాలను యితరదేశాల కెగుమతి చేయాలనే ఉద్దేశ్యంయేగా వారికి లేదు.

1976 జూలై 4వ తేదీన పిలడెల్ఫియాలోని ప్రజలు వేడుకలో జరిగిన ఆనాటి అమెరికాలోని 13 రాష్ట్రాల ప్రతినిధుల సమావేశం విడుదలచేసిన స్వాతంత్ర్య ప్రకటన యిలా పేర్కొంటుంది. "సృష్టిలో మనుష్యులందరూ సమానమే. సృష్టికర్త మానవులకు జన్మతోపాటు కొన్నిఅమూల్యమైన హక్కులను ప్రసాదించాడు. వాని వునికి వీటిపై ఆధారపడివుంటుంది. ప్రభుత్వాలు ఏర్పడినది ప్రజల సమ్మతిపై మాత్రమే. ఈ సత్యాన్ని అత్యంత సహజ సిద్ధమైనదిగా మేము భావిస్తున్నాం.

అయితే ఈ భావం అనే అమెరికన్ పౌరుడు తాను యీ లక్ష్యంనుండి దూరంగా, సుదూరంగా విసరివేయబడినట్లు భావిస్తున్నాడు. ఈ విషయాన్ని రుజువుచేసేందుకు సాధారణ అమెరికన్ పౌరులు, ప్రముఖవ్యక్తులు పేర్కొనిన మాటలనెన్నింటినో నేనక్కడ ఉటంకించగలను. జాన్ యుడ్. కెన్నెడీ హయాంలో హోమ్‌ఫాబా కార్యదర్శిగా వుండినన్నివర్ష ఉదాలో చెప్పినమాటలను ఉదాహరణగా యిక్కడ పేర్కొంటున్నాను. నేరస్థులు, నిషామండులు దానవులు, నరాల వ్యాధులతో బాధపడే నిర్జీవులు మొదలయిన వారితో కూడిన జనసముదాయంగా అమెరికనులు మారిపోయే ప్రమాదం ఉన్నదు అమెరికా నెదుర్కొంటూంది. పొదుపరులూ సుఖంగానూ, ఆరోగ్యవంతులుగానూ, సంతోషంగానూ వుండాలని పీ సమాజమైన కోరుకుంటుంది. కాగా యీనాడు అ మె రి కా ప్రధానకథం వ్యాపారం మాత్రమే. ఇక్కడేమనం విపరీతం మవుతున్నాం అన్నాడు ఉదాల్.

అమెరికా అధ్యక్షులు పోర్డ్ ద్విశతవార్షికోత్సవాలను ప్రారంభిస్తూ భావ ప్రకటన, నిరసన, స్వతంత్ర వాతావరణంలకు అమెరికాలో వ్యక్తికి సరిపూర్ణ స్థానం వుందని అన్నారు. అయితే ప్రఖ్యాత అమెరికన్ రచయిత హెన్రీ మిల్లర్ అలా అనుకోవడంలేదు. అమెరికాలోని వాతావరణం దుర్భరంగా భావించి ఆయన యూరప్‌కు వెళ్ళిపోయారు. "యిక్కడ సంవత్సరం గడిచేకొద్దీ అమెరికా అత్యంత హీనంగా తయారవుతోంది. అక్కడి మనిషి హార్లిగా మరణిస్తే (రాబర్ట్) గా మారి పోయాడు" హెన్రీ మిల్లర్ తాను వ్రాసిన 'ఎయిర్ కండిషన్డ్ నైట్‌మేర్' పుస్తకంలో పేర్కొన్నాడు.

ఇదేభావం అమెరికాఅంతటా వ్యాపించివుంది. జనరల్ మోటార్స్ కంపెనీలో పనిచేసే ఒ ఉన్నతోద్యోగి కుమారుడయిన రాబర్ట్ లూథర్ డెట్రాయిట్‌లో పెరిగాడు. ఇతనికు అమెరికా అంటే విసుగెత్తి ఆదేశాన్ని వదలి యిప్పుడు కెనడాలో నివాసమేర్పరచుకొంది.

"ఎంతో దయామయులు, స్వచ్ఛ చిత్తులు అయిన నాయకులు మా దేశాన్ని కనుగొన్నారు. అయితే యిప్పుడక్కడ దాని పేరుం పెట్టారిక్కడి. వాతావరణంలో కలుషితాన్ని, మిలిటరీలు, నివసించే ప్రత్యేక వాదులు, రోగాలు, విషామందు దానిపెట్టం, మద్యపాన వ్యసనం, నేరగుణ స్థితం, లంచగొండి రాజకీయ నాయకులను అమెరికాలోకి పోషిస్తే, పెట్టుబడిదారీ వ్యవస్థ రూపొందించింది. ఇదీ యీనాటి అమెరికా. ఇక్కడ ప్రజలంతా సమానులనీ, అంతా ప్రజాస్వామ్యంగా వుండనే కాకమ్మ కథలలో నన్ను వినిగించకండి. నాకిక్కడి విషయాలు బాగాతెలుసు" అని అమె 'నేషనల్ అబ్జర్వర్' అనే పత్రికకు వ్రాసిన లేఖలో పేర్కొనింది.

నిజమే అమెకు అమెరికా పరిస్థితి బాగా తెలుసు. అమెకు మాత్రమే కాదు. ఇంకెంతమందికో కూడా అక్కడి పరిస్థితి తెలుసు. అమెరికా ప్రముఖ్య వాణిజ్యశాఖ వారి సాయంతో కొన్ని అనధికార సంస్థలు యిటీవల జరిపిన ఒక సర్వేలో కొన్ని

(మిగతా 8వ పేజీలో)

ముచ్చటు...

(3వ పేజీ తరువాయి)

అన్నించలే. నిజాన్ని, సంగయ్యను చూడంగనే కోపం పెరిగిపోయింది. ఏం జేస్తున్నదో మైసయ్యకే అర్థమయితలేదు.

సంగయ్యను ఇష్టమొచ్చిన తీర్ల కొట్టింది. అక్కడున్నోళ్లల్ల ఎవరుగూడ తప్పుబట్టలే. సూర్య నిలబడి పోయిర్రు. సంగయ్యకు బాగా దెబ్బలు తగిల్నయ్. అన్నిదెబ్బలు తిన్నగాని ఏమనలే. తప్పు జేసినట్టు ఊరుండిపోయిండు. గ్లాసు వాగోటం జరిగినంకగూడ పూర్ల ఎవరు ఏమనలే. చెప్పకపోండి. గట్లపాడుకు ఎక్కడబడితే అక్కడ-గీసుకు తిన్నట్టే నేస్తార్రు.

ముత్యాలు నెడిపొయ్యిండకే...కొండయ్య రంటార్రు. అది అడిగేదాకా- నడ్మ స్నందుకు ఇసుంతయిన బుద్ధిలేదంటార్రు ఇంకొందరు.

దీన్లఅంతకొండయ్యదేతప్పుదంటార్రు. వాకికి. పాలోని కిడ్డను నేస్కుంటుం డనిత్రంగుండి. కొండయ్యకు అలేపోవుందు పెట్టుండు. లేకుంటె కొండయ్య గిట్ల చెయ్యడు.

అసలు ఎవరేమన్నగాని సంగయ్యది తప్పంటున్రు. ముత్యాలది తప్పంటున్రు. మైసయ్యని ఏమంటలేరు. కొండయ్యను గూడ ఏమంటలేరు. ఎవన్నఅంటే మైసయ్య ఏంజేస్తతోనన్న ఏదుంవుంది. జర నడువుమన్నోళ్లల్ల ఒకలిదరు అన్నరు:-"నడువొచ్చినంక...అసలియ్యా త్రేవు...కులాలేంది, మతాలేంది. అంద రొకటె...ఏం గాకిల్లి మాత్రం నడ్కొ లేదా? అందంలేదా? ఏం తక్కువయింది.? అని అన్నరు.

సెనామండి..."అవ్"అన్నరు. ఆలోచన జేస్త్రిరు కూడ. మల్ల మనకెందుకు అని వూకుర్రు.

* * *

సీకటయింది—

రాత్రి చివరిట్రిప్‌ల సర్వీస్ల కొండయ్య ముత్యాలు ఇదరొచ్చింర్రు. పూర్ల అందరు యస్త్రంగా చూసున్నరు.

ఈల్లిదరు వొచ్చినట్టు మైసయ్యకు ఎర్కయింది.

సంగయ్యకు గూడ ఎర్కయింది.

ముత్యాలు కొండయ్యరోని మైసయ్య యింటి దిక్కెల్తుంది.

అడికొస్తందుకు సంగయ్యకు భైర్నం గాలె. బయపడ్డకు. అయినగనీ బిడ్డఅయ పక్కె మనసూరోలె. ఏమయితె అయిన దని హిమ్మతురోని మైసయ్య తాన్ని ఎల్లందుకు తయారయ్యిండు.

మైసయ్య

కొండయ్య—మర్యాయ ఇంటికి వస్తుం డంగనే సూసిండు. కోపంమనిషిల ఉడుకు తాంది. మనిషి అటు ఇటు వూగిపోతాండు పాలేల్లు-అయినోల్లు మైసయ్యను పట్కొని సజ్జయిస్తున్నరు. మైసయ్య ఇంటలేరు.

కొండయ్య కూడ అయ్యకు దగ్గ కొడ్డని పిండుకొన్నాడు.

'నా పెంట్లి నాయిష్టం నేనెట్లంగనయిన సేస్త్రుంటు.' సీరియసయింది. అసిరి దాగ మియ్యకున్న బత్తుత. నడువుకున్న నాకిసంత జ్ఞానం లేదనుకున్నావ ఏంది? అన్నరు.

మైసయ్య ఏంజేస్తె ఏమయితదో అని పిచ్చిపిచ్చిగా పిడ్తుండు.

'ముత్యాలు కోంతక్కయింది. అదిగూడ నడువుకున్నది, అంపంగున్నది. మనిషి కింకేం గావాలె నాయనా—

మైసయ్యల అడ్డెర్నం సుర్నయిపోతి. దెక్కలేర్ల నిప్పాదిం సుర్నుజేసింది. పిచ్చిపిచ్చిగా మాట్లాడుకుండు.

అందరు పిచ్చిగిల్ల ఎక్కిందేమో అనుకున్నరు. గానీ అదిగాదు. అట్లగాలేకూడ.

రాత్రంతా ఇట్లనే గడ్సింది.

తెల్లవారుమయింది—

ఊర్లమల్లగీ మువ్వుల యినిత్రంగనే వుంది.

అయితే మొదలుతీర్లలేదు, కొండయ్య జేసిన మంచి పన్ని అందరు పెచ్చు కుంటాన్రు. అసలు కొండయ్యజేస్న పనే ఇనిత్రంగుంది.

ఈ ఊర్ల మరి గిది యినిత్రమయిన ముచ్చట—

ప్రత్యేక రకమైన దప్పిక
తీరేందుకు ప్రత్యేక రకమైన బీరు!



సోలన్ నం.1
స్పెషల్
బీర్
ఎక్స్‌ట్రాస్ట్రాంగ్



ఆహ్లాదకరమైన సంతృప్తి. మీకు అదనంగా ఒక సరిపూర్ణ అనుభూతి కలిగింది. అనందదాయకమైన సంతృప్తి యిచ్చేందుకు, జర్మన్ మూలికలతో నైపుణ్యంగా తయారు చేయబడింది. మీకు ప్రత్యేక రకమైన దాహం వుంటే, ఇదిగో అత్యుత్తమమైన బీరు చియర్స్!

మోహాన్ మీకిన్ బ్రూయిరీస్ లిమిటెడ్, స్థాపితం 1855

MMB-NP-714

బెస్ట్ & కంపెనీ లిమిటెడ్



ది క్రాంప్టన్ ఇంజనీరింగ్ కంపెనీ (మద్రాసు) లిమిటెడ్

మేము ఒకటయ్యాం

క్రొత్త పేరు

బెస్ట్ & క్రాంప్టన్ ఇంజనీరింగ్ లిమిటెడ్

bC

రిజిస్టర్డ్ ఆఫీసు: [illegible]

బ్రాంచీలు: బెంగళూరు, బొంబాయి, కలకత్తా, కోయంబత్తూరు, న్యూఢిల్లీ, సికింద్రాబాద్, విజయవాడ, విశాఖపట్నము.

విదేశీయ ఆఫీసులు: బంగ్లాదేష్, ఈరాన్ మరియు నైరోబీ.

F-BCL 2703 TEL